www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 01 నవంబర్ 2022

5


తూర్పుగోదావరి



మంత్రి రోజాను కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

జిల్లా ప్రధాన కేంద్రంలో పలు అభివృద్ధి, మూడు రోజుల పాటు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక , క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె.రోజాను జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత కలిశారు. బుధవారం ఉదయం మంత్రి రోజా స్థానికంగా బస చేసిన విడిది గృహంలో కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందచేశారు.



మంత్రిని అభినందిస్తున్న కలెక్టర్

భావితరాలకు సంస్కృతి, కళలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

మన సంస్కృతీ సాంప్రదాయాలు, కళారూపాలు, జానపదాలు, నాటక రూపాలను భావితరాలకు అందించడంలో సాంస్కృతిక కార్యక్రమాలు పాత్ర చాలా అవసరమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. బుధవారం వెంకటేశ్వరా ఆనం కళాకేంద్రం ఆడిటోరియంలో నిర్వహించిన రెండో రోజు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలను మంత్రి రోజా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసే విధంగా నేడు సాంస్కృతిక పట్టణమైన రాజమహేంద్రవరంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జోన్లుగా విభజించి కళాకారులను ఒకే వేదిక పైకి తీసుకు వచ్చి వారిలో ఉన్న ప్రతిభను గుర్తించడం అనేది చక్కని కార్యక్రమమన్నారు. రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ ఒక కళాకారిణిగా తన నటనా కౌసల్యంతో ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేపడుతున్న మంత్రి రోజా వంటి మహిళలు అరుదుగా ఉంటారన్నారు. పేదరికం, ధనిక అనే భావనలేకుండా ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్న సంకల్పంతో నాడు నేడు ద్వారా విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కార్పోరేట్ స్థాయిలో పాఠశాలలను ఆధునీకరిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తున్నారన్నారు. ఇంత చేస్తున్న యువ నేత జగనన్న 50వ పుట్టిన రోజును వేడుకలా జరుపుకోవాలన్నారు. మంత్రి ఆర్‌కె. రోజా మాట్లాడుతూ జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలకు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కళాకారులు వారి ప్రతిభను ప్రదర్శించి కాంపిటేషన్‌లో గెలుపొందాలని ముందుగా వారిందరికి శుభాకాంక్షలు తెలుపు తున్నానన్నారు. మన కళలు అంతరించి పోకుండా నిక్షిప్తం చేసేందుకు ఇటువంటి సంబరాలు ద్వారా రికార్డు చేసి డ్యాక్యుమెంట్ రూపంలో డేటాను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ప్రభుత్వం కళా కారులకు అండగా ఉంటుందనడానికి ఈ ఉత్సవాలు నిదర్శనం అన్నారు. ఈ సంబరాలు నాలుగు జోన్లలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు రాష్ట్రస్థాయిలో అవకాశం ఉంటుందన్నారు. కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. ఇంత మంచి కల్చర్, కళలు గ్రామాల్లోనే ఉన్నాయని నేటి యువతరానికి తెలియదన్నారు. ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంతా జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో ఎంతో మంది ప్రతిభ కళాకాలు పాల్గొన్నరన్నారు. నగరంలో ఇటీవలి ఇండోర్ స్టేడియంతో పాటు క్రికెట్ స్టేడియంను మంత్రి రోజా శంఖుస్తాపన చేశారన్నారు. మరో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ కళాకారులు ఆర్ధికంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర వ్యాప్తంగా కళలను ప్రదర్శిస్తూ ఆదరిస్తునే ఉంటారన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కవులు, కళాకారులు, సాహితీ వేత్తలకు నిలయమైన రాజమహేంద్రవరంలో ఇంత చక్కటి సాంస్కృతిక సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, రుడా చైర్‌పర్సన్ షర్మిళా రెడ్డి, సాంస్కృతి కశాఖ చైర్ పర్సన్ వంగపండు ఉష, అడపా శ్రీహరి, మల్లిఖార్జునరావు, సంగీత కళాశాల ప్రిన్స్‌పల్ ఎం.కృష్ణమోహన్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

మహిళలు ధైర్యమనే ఆభరణాన్ని ధరించాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం సిటీ

మహిళలు, టీనేజ్ బాలికలు మామూలు ఆభరణాల కంటే ధైర్యం అనే ఆభరణం ధరించాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. రాజ్యలక్ష్మి కళాశాలలో బుధవారం నిర్వహించిన మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నిషేధం, పరిహారంపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఫేస్ బుక్ స్నేహాల కారణంగా, అపరిచితుల వల్ల చాలా ప్రమాదాలకు గురవుతున్నారని, వాటి వలన నష్టాలను వివరించారు. మహిళా సాధికారతలో ముఖ్యమైన అంశం ఆర్థిక స్వావలంబన అని చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలపై జరుగుతున్న పలు రకాల వేధింపులను అరికట్టడానికి దోహదపడే చట్టాలను గురించిన అవగాహన కలిగి ఉండాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి మాట్లాడుతూ రాజ్యాంగంలోని 19వ అధికరణం వ్యక్తిగత జీవితానికి సంబంధించినదని, తన అనుభవంలోని బాలికలు, వివాహితులు ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. ప్రతి వేధింపును నిరోధించడానికి ఉన్న పలు చట్టాలను వివరించారు. ఈ సభలో స్త్రీ శిశు సంక్షేమ పీడీ విజయ కుమారి, చైల్డ్ రైట్స్ కమిషన్ ఆదిలక్ష్మి, సీనియర్ న్యాయవాది లక్ష్మీ తాయారు, మహిళా కమిషన్ సభ్యురాలు జయశ్రీ రెడ్డి, శ్రీనివాస్, పేరిచర్ల సూర్యప్రభ, బి.ఉమాజ్యోతి, ఇ.కీర్తి, పి.ప్రియారంజని, దేవి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పద్మ

ఉపాధ్యాయుల అరెస్టుకు సిపిఎం ఖండన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఎఫ్, డిఎ అరియర్స్ తదితర బకాయిలు వెంటనే చెల్లించాలని విజయవాడ ధర్నాచౌక్‌లో ఉపాధ్యాయులు తలపెట్టిన ధర్నాను అడ్డుకుని అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పిఆర్‌సి చర్చల సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ.650 కోట్లు మార్చి 2022 నాటికి క్లియర్ చేస్తామని మంత్రివర్గం ఉపసంఘం సమక్షంలో ఆర్థిక శాఖ అధికారులు హామీ ఇచ్చారని, కానీ నేటి వరకు పూర్తి బకాయిలు చెల్లించలేదన్నారు. మంజూరైన పిఎఫ్, తదితర లోన్లు జమ చేయకపోవడం, సిపిఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం, రిటైర్ అయిన వారి బెనిఫిట్స్ చెల్లించకపోవడం తదితర సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నాకు పిలుపునిస్తే పోలీసులు ఈ ధర్నాను అడ్డుకుని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, అధ్యక్షులతో సహా 250 మందికిపైగా అరెస్టు చేశారన్నారు. న్యాయంగా చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం గర్హనీయమని ఖండించారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, అప్రజాస్వామిక చర్యలు మానుకుని తను హామీ ఇచ్చినట్లుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యా, ఉద్యోగుల డిమాండ్లకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు.

పారదర్శకంగా భూహక్కు పత్రాలు

ప్రజాశక్తి-రాజానగరం

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఆర్ఎస్ఆర్, భూ హక్కు పత్రాలను పునరుద్ధరింప జేసి హక్కుదారులకు పత్రాలను పారదర్శకంగా అందచేస్తున్న తొలి రాష్ట్రం మనదేనని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. రాజానగరం జిఎస్ఎల్ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో సర్వే అండ్ ల్యాండ్, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులకు వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంపై జిల్లా స్థాయి శిక్షణ తగగతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న భూ హక్కు, భూ రక్షా పథకం ద్వారా నిర్వహిస్తున్న సర్వేను పూర్తి పారదృకతతో, జవాబుదారీతనంతో చేపట్టే బాధ్యత మనంపై ఉందన్నారు. రాష్ట్ర ల్యాండ్ సర్వే కమిషనర్ సిద్ధార్థ జైన్ దేశంలో వివిధ రాష్ట్రాలలో అమలు జరుగుతున్న భూ సర్వే విధానాన్ని ప్రత్యేక బృందాలను పంపి అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలోను భూ హక్కు పత్రాలు ఇవ్వలేదని, కేవలం మన రాష్ట్రంలో మాత్రమే హక్కు పత్రాలు ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో చేపడుతున్న ప్రక్రియను సజావుగా సాగేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డిఆర్ఒ జి.నరసింహులు పాల్గొన్నారు.

ఆధునిక సాహిత్యానికి దిక్సూచి గురజాడ

ప్రజాశక్తి-కడియం

ఆధునిక సాహిత్యానికి దిక్సూచి మహాకవి గురజాడ అప్పారావు అని ఎంఇఒ వి.లజపతిరాయ్ అన్నారు. గురజాడ వర్ధంతి సభ బుధవారం వేమగిరి తోట ప్రాథమిక పాఠశాలలో నిర్వహిరచారు. పాఠశాల హెచ్‌ఎం కె.జయరాజ్ ఆధ్వర్యంలో గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కవి చిలుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశభక్తి, అభ్యుదయ భావజాలాన్ని రంగరించి ఆకాశమార్గంలో పయనిస్తున్న తెలుగు సాహిత్యాన్ని, భూమార్గాన్ని పట్టించిన కవి గురజాడని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఆలపించిన గురజాడ పద్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.నాగమణి, బి.ఇందిర, సిఆర్‌పిలు వెంకటేష్, కె.శ్రీనివాస్, ఎంఎల్ఎ రావుల రమణ పాల్గొన్నారు.



గురజాడకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

రూ.23.18 కోట్ల విద్యా దీవెన విడుదల

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

విద్యా దీవెన పథకం కింద జిల్లాలో 35,818 మంది విద్యార్థులకు చెందిన 31,899 మంది తల్లుల ఖాతాలో రూ.23.18 కోట్లు జమ చేసినట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లిలో విద్యా దీవెన విడుదల చేసిన నేపథ్యంలో స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో ఎంపీ భరత్, కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏ ఒక్క విద్యార్థీ చదువు మానకుండా ఉన్నత విద్య వరకు చదువుకునే విధంగా ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. నేటి విద్యార్థులే రేపటి రాష్ట్ర భవిష్యత్తు అని నమ్మిన వ్యక్తి మన సిఎం అన్నారు. అమ్మఒడి పథకం కింద తల్లుల ఖాతాకు నేరుగా నగదు బదిలీ చేసినట్టు చెప్పారు. జిల్లాలో 19 కాలేజీల్లో నాడు-నేడు పనులు చేపట్టామన్నారు. లింగ వివక్ష చూపకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులకు, పిల్లలకు పిలుపు నిచ్చారు. విద్యే మన బలం అని నమ్మి మరింత మంచి భవిష్యత్తు పొందాలని కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఎంపీ మార్గానిభరత్ రామ్ మాట్లాడుతూ, జగనన్న విద్యా కానుక కింద ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే లక్ష్యంతో మంచి నాణ్యమైన విద్యను అందించే దిశ రాష్ట్రంలో పాఠశాలలు ఆధునికీకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రుడా చైర్ పర్సన్ షర్మిల రెడ్డి, ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.సందీప్, బిసి వెల్ఫేర్ అధికారి పి సత్య రమేష్, పాల్గొన్నారు.



చెక్కు విడుదల చేస్తున్న కలెక్టర్, ఎంపీ



సాయం అందిస్తున్న నాగేశ్వర్

సుబ్రహ్మణ్యం కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కడియం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వేమగిరి తోటకు చెందిన మామిడిశెట్టి సుబ్రహ్మణ్యం కుటుంబానికి హార్లిక్స్ ఫ్యాక్టరీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమకూర్చిన రూ.లక్షా పదివేలను బుధవారం వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ బుధవారం అందజేశారు. నగదు, నిత్యాసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు సిహెచ్‌వి.రమణ, పి.సువర్ణ రాజు, ఎంజి.మహేష్ , ఎస్.రమణ, బొట్టు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పింఛను మంజూరుకు విజ్ఞప్తి

ప్రజాశక్తి-గోకవరం

అచ్యుతాపురానికి చెందిన ఏగిపాటి ఆనందరావు మరణించి 9 నెలలు కావస్తున్నా ఆయన భార్య సింహాచలానికి పింఛను మంజూరు చేయడం లేదని మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు పాలూరి బోసుబాబు చెప్పారు. ఆమె రేషన్ కార్డు మాత్రం మార్చేశారని, ఇద్దరి పేర్లు ఉంటే ఇద్దరికీ రేషన్ ఇవ్వాల్సి వస్తుందని, ఒక పేరు ఉన్న కార్డు ఇచ్చారన్నారు. దానిమీద ఉన్న శ్రద్ధ ఆ వృద్ధురాలికి పెన్షన్ ఇప్పించడంలో అధికారులకు ఏమాత్రం లేదన్నారు.

గృహాలకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి-బిక్కవోలు

బలబద్రపురంలో జగనన్న ఇళ్ల స్థలాల్లో లబ్ధిదారులు బుధవారం భారీగా శంకుస్థాపనలు నిర్వహించారు. రోడ్ల నిర్మించి, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సదుపాయం కూడా అధికారులు ఏర్పాటు చేయడంతో లబ్ధిదారులు ఎంతో ఉత్సాహంతో ఇల్లు నిర్మాణం కోసం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నల్లమిల్లి వెంకట్ రెడ్డి, సర్పంచ్ బుంగ రామారావు, ఎంపిటిసి సబ్బెళ్ళ సుజాత రాఘవరెడ్డి, మేడపాటి ఆనందరెడ్డి, చిన్నం రాఘవరెడ్డి, ఎల్లా సత్తి లింగం, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన అగ్నిప్రమాదం

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలోని ప్రభుత్వ చౌక దుకాణంలో కొందరు ఆకతాయిలు రేషన్ సమాచార సంబంధిత ప్రకటన గల అట్టను కాల్చివేశారు. అది చూసిన రేషన్ డీలర్ బియ్యం దిగుమతి కార్మికులు ప్రమాదం జరగకుండా మంటలు ఆర్పి వేశారు. సమయానికి రాకపోతే దుకాణంలో ఉన్న 400 బియ్యం బస్తాలు, తదితరు వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యేవని డీలర్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, తప్పని తెలిపితే ఎదురు తిరుగుతున్నారని అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని షాపు నిర్వాహకులు తెలిపారు.

కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా రాంబాబు

ప్రజాశక్తి-నిడదవోలు

కుల వివక్ష వ్యతిరేక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా జువ్వలరాంబాబు ఎన్నికయ్యారు. కర్నూలులో ఈ నెల 28, 29న జరిగిన కెవిపిఎస్ 4వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. జువ్వల రాంబాబు తూర్పు గోదావరి జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మేరకు పలు దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



సభలో మాట్లాడుతున్న రాంబాబు

కార్టూ'నిజం'



పథకాల అమలు కష్టంగా ఉందట..

అందుకే రోజుకో సలహా ఇస్తున్నారు..!!



ఎంఎల్ఎకు ఆహ్వానం పలుకుతున్న మహిళలు

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-గోపాలపురం

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 149వ రోజు సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు కురుకూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహరించారు. తొలుత ఎంఎల్ఎకు మహిళలు పూలమాలలు వేసి హారతితో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కె.లలిత, ఎంపిటిసి వసంతలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అక్రమ అరెస్టు తగదు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

గడచిన సంవత్సర కాలంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ తదితర బకాయిలు చెల్లించాలని విజయవాడలో ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బుధవారం నగరంలోని కంబాల చెరువువద్ద యుటిఎఫ్ నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోశాధికారి ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ 22న ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించనందుకు నిరసనగా జిల్లా కలెక్టరేట్స్ వద్ద ధర్నా చేసినప్పటికీ బకాయిలు చెల్లించలేదు సరి కదా కనీసం చర్చలకు పిలిచి సామరస్యంగా పరిష్కారం చేస్తామని చెప్పే ప్రజాస్వామ్య వాతావరణం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. అక్టోబర్ 30న రాష్ట్ర కేంద్రంలో ధర్నా చేస్తామని ముందుగానే నోటీసు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ముందస్తు అనుమతినిచ్చి మరలా ఉపాధ్యాయులను, నాయకులను బైండోవర్లు చేసి ఇబ్బంది పెట్టారని తెలిపారు. జిల్లా కార్యదర్శి రవిబాబు మాట్లాడుతూ బకాయిలు చెల్లించమని అడిగితే ఇంత నిర్బంధం ఇలాంటి ప్రజాస్వామిక వాతావరణం చాలా దారుణం అన్నారు. సాధారణ నిరసనకు కూడా ప్రభుత్వం ఎందుకు భయపడుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ బకాయిలు చెల్లించలేక ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ఇలాంటి నిర్బంధాల వల్ల ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ బకాయిలు ఎందుకు చెల్లించలేదు చెప్పకుండా ప్రజాస్వామికంగా చేస్తున్న ధర్నాను విచ్చిన్నం చేయడం పట్ల ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మందిని బైండోవర్ చేశారని, ఇటువంటి వైఖరిని విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇవిఎస్ఆర్.ప్రసాద్ కార్యదర్శులు ఎన్.రవిబాబు, రమేష్ బాబు, జెవివి సుబ్బారావు, ఎం.శ్రీనివాస్, ఎం.నరేష్, అనిల్ రత్తయ్య, నందకుమారి పాల్గొన్నారు.



యుటిఎఫ్ చేపట్టిన 'నిరసన జాగరణ'

రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి- గోకవరం

రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి నాయకులందరూ సహకరించాలని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. బుధవారం గోకవరం మండల కార్యాలయంలో ఎంపిడిఒ కెవిఎస్ఎస్.మూర్తి ఆధ్వర్యంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులకు తమ ధాన్యం నిలువ చేసుకోవడానికి గోనె సంచుల కొరత అధికంగా ఉందని,ప్రభుత్వం వెంటనే రైతులకు తగినన్ని గోనె సంచులు సరఫరా చేయాలని పలువురు ఎంపిటిసి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో నాడు-నేడు పనులు బయట వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీని వల్ల పనులు ఇష్టం వచ్చినట్లు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని వెదురుపాక సర్పంచ్ సింగరమ్మ చెప్పారు. రంపయర్రంపాలెంలో రైతు భరోసా కేంద్రం పూర్తయినప్పటికీ సచివాలయం పూర్తి కానందున తమకు బిల్లు రావడం లేదని గ్రామ నాయకులు తెలిపారు. గంగంపాలెంలో లైబ్రరీ స్థలం ఆక్రమణకు గురైందని తక్షణమే స్వాధీనం చేసుకుని డిజిటల్ లైబ్రరీ నిర్వహించాలని ఎంఎల్ఎ ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, జెడ్‌పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, ఇంజినీరింగ్ అధికారి అబ్బాయి దొర, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ అప్పలరాజు, ఎంఇఒ బి.గౌరమ్మ, ఎఒ రాజేశ్వరి పాల్గొన్నారు.

సూర్యారావుపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేలివెన్ను పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, 104 వాహన డాక్టర్ వెంకటేశ్వర్లు సూర్యారావుపాలెంలో బుధవారం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు, సూచనలు ఇచ్చారు. గ్రామ సర్పంచ్ మెండే లలిత కుమారి వైద్యులందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జి.కల్యాణి, ఎస్.పద్మావతి, సూపరువైజర్ కె.నాగమణి, హెల్త్ అసిస్టెంట్ జి.రమేష్, పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ కార్యవర్గం ప్రమాణం

ప్రజాశక్తి-తాళ్లపూడి

విధి నిర్వహణతో పాటు యూనియన్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘ సభ్యుల ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని పలువురు వక్తలు అన్నారు. తాళ్లపూడి మండలంలో లూయిస్ డాగురే ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. గౌరవాధ్యక్షునిగా అప్పన రాజా అధ్యక్షునిగా పసలపూడి ఆశీర్వాదం ఉపాధ్యక్షునిగా బాపిరాజు, కార్యదర్శిగా పోతుల గిరీష్, సహాయ కార్యదర్శిగా హరికృష్ణ, కోశాధికారిగా పి.రామారావుతో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులుగా జిల్లా ఇసి మెంబర్లుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జయ ధ్వని ఎడిటర్ పరస రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు గెల్లా రాజు, బాషా, శివరామ కలర్ ల్యాబ్ ప్రతినిధి అవినాష్, తాళ్లపూడి ఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అరటి రైతులకు నష్టపరిహారం

పెరవలి : నిడదవోలు, పెరవలి లంక భూముల్లో వరదలకు నీట మునిగిన ఉద్యానవన పంటలకు నష్టపరిహారం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు కొవ్వూరు ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. అరటి, కూరగాయలు, బొప్పాయి తోటలకు 547 హెక్టార్లలోని 1,426 మంది రైతులకు నష్ట పరిహారం కింద ప్రభుత్వ రూ.132.03 లక్షలను వారి ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

చాగల్లు : నిడదవోలు నుంచి పంగిడి వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డులో గతంలో మలుపుల వద్ద స్కూలు వద్ద దేవాలయ ప్రాంగణంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఉండేవి. నాలుగు సంవత్సరాల క్రితం రోడ్లు కొత్తగా వేయడంతో రోడ్ల ప్రక్కన ఉన్న 60 సంవత్సరాల కింద నాటిన చింత చెట్లు నరికేశారు. రోడ్లు పక్కన ఉన్న ప్రమాద హెచ్చరిక బోర్డు తీసేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు.కావున మలుపుల వద్ద దేవాలయాలు, స్కూళ్ల వద్ద ప్రమాదక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్ల పక్కన రైతులు ధాన్యం రాశులు వేయడంతో రాత్రుల్లో వాహనదారులు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ప్రమాదాలు జరగకుండా ధాన్యం రాశులను వెంటనే పక్కకు తొలగించేలా చేపట్టాలని ప్రజల కోరుతున్నారు

ఎయిడ్స్ నివారణపై అవగాహన

గోపాలపురం : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన ఉంటేనే దాని నుంచి రక్షణ పొందవచ్చునని కళాజాతా బృందం అవగాహన కల్పించారు. బుధవారం గోపాలపురం బస్టాండ్ వద్ద, రామాలయం వద్ద కళాజాతా బృందం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ మినీ బ్లోసమ్ మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ప్రజలకు, అవగాహన నిమిత్తం కళాజాతా బృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



ప్రత్తిపాడులో ప్రచార రథంపై ప్రచారం చేస్తున్న వరుపుల రాజా, టిడిపి నాయకులు

ప్రభుత్వ వైఫల్యాలపై టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పాలక ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వరుపుల రాజా అన్నారు. ఈ మేరకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రచార రథాన్ని ఆయన ప్రత్తిపాడులో బుధవారం ప్రారంభించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలకు ఉపాధి అందించే పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఫల్యాలను మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం తెలియజేసేందుకు ప్రచార రథం వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగంపర్తిలో వైసిపి సమావేశంలో వరుపుల సుబ్బారావు

మాజీ ఎంఎల్ఎ ఇంట కోలాహలం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలం లింగంపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు గృహం బుధవారం కోలాహలంగా మారింది. వైసిపి అధిష్టానం వరుపుల సుబ్బారావును అనకాపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. దీంతో వైసిపి అసంతృప్త వర్గంతో పాటు మాజీ ఎంఎల్ఎ ముఖ్య అనుచరులు లింగంపర్తికి క్యూ కట్టారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉండి 2024లో ప్రత్తిపాడు నియోజకవర్గానికి వైసిపి జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపిపిలు గొల్లపల్లి బుజ్జి, మల్ల రాజు, వైకాపా నియోజకవర్గ బీసీ నాయకుడు వాసిరెడ్డి జమీల్, కొప్పుల బాబ్జి, ఒలేటి చంటిబాబు, సర్పంచులు ఎంపిటిసిలు ఎంఎల్ఎని కలిసిన వారిలో ఉన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతి రైతు తక్కువ ఖర్చుతో తయారయ్యే సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కలిగి ఉండాలని ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త నరసింహారావు అన్నారు. ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో రైతులకు నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సేంద్రియ పద్ధతిలో తయారు చేసిన ఎరువులు వినియోగించడం ద్వారా తక్కువ ఖర్చుతో న్యాయమైన దిగుబడి పొందవచ్చని తెలిపారు. మరో శాస్త్రవేత్త శర్మ మాట్లాడుతూ కోతుల నివారణకు సోలార్ ఫెన్సింగ్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఎడిఎ మాధవి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో సొంత విత్తనాల ఉత్పత్తి, విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. ఎఒ వైవి గంగాధర్ రైతులకు జీవామృతం తయారీ ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో వీఏఏ గణేష్, సిబ్బంది గణేష్, ప్రసాద్, మల్లేశ్వర, మణికంఠ, భువనేశ్వర్ ఉన్నారు.

పాదయాత్ర చేసిన శ్రీనుకు సన్మానం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లికి చెందిన కట్టా శ్రీనివాస్ ఇటీవల గండేపల్లి నుండి శబరిమల వరకు సుమారు 1500 కిలో మీటర్లు 36 రోజుల్లో పాద యాత్ర పూర్తి చేసి సొంత ఊరు చేరుకున్నారు. గండేపల్లి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కట్టా శ్రీనివాస్‌ను మేళ తాళాలతో బొల్లంరెడ్డి రామకృష్ణ, చిటికెల కన్నబాబు ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో రెడ్డి, సానిపిని తారకం, వీర మల్ల బ్రహ్మానందం, తణుకు రామచంద్ర రావు, చిన్నులు పలువురు ఉన్నారు.



శ్రీనును సన్మానిస్తున్న గ్రామస్తులు

గృహ నిర్మాణాలకు రుణాలివ్వండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలతోపాటు టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం బ్యాంకర్ల సమావేశంలో కోరారు. ప్రధానంగా కాకినాడలో 2056 టిడ్కో ఇళ్లకు సంబంధించి 1500 మందికి ఇప్పటికే రుణాలు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం ఇంకా 300 మందికి రుణాలు మంజూరు కావాల్సి ఉందని కమిషనర్ చెప్పారు. వీరందరికీ ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా రుణాలు మంజూరు చేస్తే టిడ్కో నివాసాల వద్ద మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసి వచ్చే మార్చి నాటికి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా పావలా వడ్డీ రుణాలు మంజూరు విషయంలో కూడా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు. ప్రస్తుతం సుమారు 4వేల మందికి ఎస్‌హెచ్‌జీ లింకేజీ ఇచ్చారని, మరో 5వేల మందికి ఇవ్వాల్సియుందన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు తగిన సహకారం అందించి ప్రభుత్వ పథకాలు అమలులో తగిన సహకారం అందించాలన్నారు. సమావేశంలో మెప్మా పీడీ ప్రియంవద, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ఎస్ ప్రసాద్, సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకటరాజు, సీవోలు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో పటవల పంచాయతీలోని బీసీ పేటలో రాయుడు వారి ఇంటి వద్ద నుంచి దంగేటి సత్యనారాయణ ఇంటి వరకు నిర్మించబోయే డ్రైనేజ్ నిర్మాణానికి ఎంపిపి రాయుడు సునీత శంకుస్థాపన చేశారు. పటవల గ్రామ పంచాయతీ నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు మూడున్నర లక్షలతో ఈ డ్రైనేజీ నిర్మించనున్నట్లు సర్పంచ్ పినిపోతు చిన కామేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొప్పిశెట్టి వెంకట్, ఎంపిటిసి సభ్యులు తణుకు వరలక్ష్మి సత్తిబాబు, ఉప సర్పంచ్ చెక్కపల్లి లక్ష్మణ్, గ్రామ కమిటీ కన్వీనర్ కాల వెంకటరమణ, పటవల హై స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ నరాల శ్రీనివాస్, కోటికలపూడి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



కోరంగి రోడ్ వే బ్రిడ్జి పరిశీలిస్తున్న ఎంపిపి సునీత, అధికారులు

కోరంగి రోడ్ వే బ్రిడ్జి పరిశీలన

అనంతరం కోరంగి రోడ్ వే బ్రిడ్జిని ఎంపిపి రాయుడు సునీత బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కోరంగి ఎంపీటీసీ పోతుల రత్నకుమార్ రోడ్ వే బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని లేవనెత్తిన విషయంపై ఎంపిపి రాయుడు సునీత స్పందించారు. మండల ఇంజనీర్ నరహరితో కలిసి బుధవారం రోడ్ వే బ్రిడ్జిని పరిశీలించి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. వంతెనకు పటువుల్లో తాళ్లు బిగించాలని, రంగులు వేయించాలని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, స్థానిక నాయకులు కొపనాతి నాగరాజు, దడాల పండు, నల్లి ఈశ్వరరావు, నామాడి అబ్బాయి, రొక్కం లోవరాజు, సంగాడి శ్రీనివాసు,రేకాడి వెంకటేశ్వర్లు, పెయ్యల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గడప గడపకూ..

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ 16వ డివిజన్ ఏటిమొగలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ,నవరత్న పథకాలద్వారా గడచిన మూడున్నరేళ్లలో ప్రజలకు అందించిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కొంత మంది ఆకతాయిలు గంజాయి సేవిస్తున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, ఆ ప్రాంతంలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మీసాల ఉదయకుమార్, నగర బీసీసెల్ అధ్యక్షుడు పేర్ల రజనీకుమార్, మాజీ కార్పొరేటర్లు పేర్ల జోగారావు, పినిపోతు సత్తిబాబు, పసుపులేటి వెంకటలక్ష్మి, సంగాని నందం, కొప్పనాతి నాగసత్యనారాయణ, అధికారులు ఆయన వెంట ఉన్నారు.

ఏలేశ్వరం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశించారు. మండలంలోని పేరవరంలో ఆయన బుధవారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సునీత ఆయన సచివాలయ, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ బేరి అరవింద కుమార్, వైసిపి మండల ఇంచార్జ్ బదిరెడ్డి గోవిందబాబు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

లోకేష్‌ను కలసిన వెంకట రమణ చౌదరి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేష్‌ను బుధవారం పెద్దాపురం మాజీ ఎంఎల్ఎ కీ.శే.బొడ్డు భాస్కర రామా రావు తనయుడు బొడ్డు అనంత వెంకట రమణ చౌదరి విజయ వాడలో మర్యాద పూర్వకంగా కలి శారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను, ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై యువతలో అవగాహన కల్పించాలని ప్రభుత్వ వైఫల్యాలను నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేష్ సూచించినట్లు వెంకటరమణ చౌదరి తెలిపారు.



లోకేష్‌తో బొడ్డు వెంకటరమణ చౌదరి



యూనిఫాం పంపిణీ చేస్తున్న స్కూల్ చైర్మన్ రమాదేవి

విద్యార్థినులకు యూనిఫారం పంపిణీ

ప్రజాశక్తి-కరప

రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎలుగుబంట్ల గోపాలకృష్ణ సమకూర్చిన రూ.18 వేల విలువచేసే యూనిఫామ్‌ను బుధవారం నక్కా సూర్యనారాయణమూర్తి ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులకు పాఠశాల చైర్మన్ రమాదేవి అందించారు. హెచ్‌ఎం యు. లీలామనోహర్, సర్పంచ్ ఆశాజ్యోతి, పిఎంసి చైర్ పర్సన్ రమాదేవి, పోలిశెట్టి తాటిలు, రాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

ఉప్పాడ పంచాయతీ పరిధిలో గల సుబ్బంపేట కు చెందిన మత్స్యకారుడు గల్లంతైనట్లు బుధవారం స్థానికులు తెలిపారు. ఈ నెల 28వ తేదీన సుబ్బంపేట నుండి బోట్‌లో సుమారు ఎనిమిది మంది సముద్రంపై వేటకు వెళ్లగా చేపలు వేటాడే వల లాగుతున్న సమయంలో ప్రమాద వశాత్తు సముద్రంలో పడి కోడా చిన్న అనే మత్స్యకారుడు గల్లంతయినట్లు తోటి మత్స్యకారులు తెలిపారు. సంఘటన జరిగి రెండు రోజులు కావస్తున్నా నేటికీ ఆచూకీ దొరకలేదని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు .



కోడా చిన్న ఫైల్ ఫోటో




పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నేషనల్ సాఫ్ట్ బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కరప

నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పెద్దాపురపాడు హై స్కూల్ విద్యార్థులు ఇద్దరు బంగారు పతకాలు సాధించారని వ్యాయామ ఉపాధ్యాయులు బీవీవీ ప్రసాద్ తెలిపారు. ఈనెల 25వ తేదీ నుండి కర్నూలు జిల్లా మాంటిసోరి ఏ క్యాంప్ వేదికగా జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడలు జాతీయ స్థాయిలో 22 రాష్ట్రాల బాల బాలికల జట్లు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ బాల బాలికల జట్లు విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాయి. పెద్దాపురపాడు జడ్‌పి హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి డేగల వీర వెంకట దుర్గాప్రసాద్, బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని యామిని బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా వారిని హెచ్‌ఎం శ్రీనివాస్, ఎన్‌సిసి ఉపాధ్యాయులు టివెంకట్రావు, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.



కబడ్డీ టీంకు ఎంపికైన క్రీడాకారులు

'నన్నయ'కబడ్డీ టీంలో సామర్లకోట క్రీడాకారులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కబడ్డీ జట్టులో కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీ భీమేశ్వర స్పోర్ట్స్, రిక్రియేషన్ క్లబ్ క్రీడాకారులు చంద్రశేఖర్, మణికంఠ, రవీంద్రనాథ్‌లు ఎంపికయినట్టు వేట్లపాలెం కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీను బుధవారం తెలిపారు. వీరు ఈ నెల 7,8,9 తేదీలలో బెంగుళూరు సిటీ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు తెలుగు టైటాన్స్ కోచ్ సాయి ప్రసాద్, ప్రో కబడ్డీ అంపైర్ బోగిళ్ళ మురళి కుమార్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీను, ఎస్‌బిఎస్‌ఆర్ క్లబ్ అధ్యక్షులు తాళ్ళూరి వైకుంఠం, క్లబ్ కార్యదర్శి నిమ్మకాయల కిరణ్, క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి గండేపల్లి

గండేపల్లి మండలం పి.నాయకంపల్లి కి చెందిన తాడేపల్లి లావరాజు భార్య పిల్లలతో కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో తన పుట్టింట్లో ఉండి కాపురానికి రావడం లేదు. దీంతో ఈనెల 24న లావరాజు గడ్డి మందు తాగాడు. అప్పటి నుండి కాకినాడ ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు.



నిందితుని సమాచారం చెబితే రూ. 10 వేలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ 3 టౌన్ పరిధిలో సినిమా రోడ్డు కేశవ మిల్క్ షాప్ ప్రాంతంలో గల ఒక ఇంటిలో దొంగతనానికి పాల్పడిన నిందితుడు నగదును దోచుకుపోయాడని, నిందితుని ఆచూకీ తెలిపిన వారికి రూ.10,000 బహుమతితో పాటుగా తెలిపిన వారు వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. నిందితుడి ఛాయా చిత్రం విడుదల చేశామని, సమాచారం తెలిసినవారు కాకినాడ డిఎస్‌పి 9440796505, కాకినాడ 3 టౌన్ ఇన్‌స్పెక్టర్ 9440796542 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతు ందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమలాపురం ఆర్‌డిఒ బి.వసంత రాయుడు సూచించారు. నంగవరంలో రైతు ధాన్యం పట్టుబడి కార్యక్రమాన్ని బుధవారం ఆర్‌డిఒ వసంతరాయుడు, తహశీల్దార్ జె. వెంకటేశ్వరిలు పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఏ ఒక్క రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువ అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు,మధ్య వర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని ఎటువంటి మోసాలకు తావు ఉండకుండ ఆర్ బి కె లకు ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు.



ధాన్యం పట్టుబడి ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి-రాజోలు

గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు సూచించారు. రాజోలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి కేతా శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజోలు నియోజకవర్గానికి విద్యుత్ శాఖ ద్వారా రూ.4 కోట్ల నిధులు ఉన్నాయని, సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతిపాదనలు చేసి పనులు ప్రారంభించాలన్నారు. పంచాయతీ పనులకు సంబంధిత రాజ్ శాఖ సహకరించడం లేదని కడలి సర్పంచ్ చొప్పల గుణనాథ్ ఎంఎల్‌ఎ దృష్టి కి తీసుకురాగా ఎంఎల్‌ఎ పంచాయతీ రాజ్ శాఖ ఎఇకి పలు చూచనలు చేశారు. గ్రామల్లో పలు శాఖల అంశాల పై చర్చ జరిగిన అనంతరం సమావేశంలో తహశీల్దారు బి.మురళీ ముక్తేశ్వరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజా, ఎంపిడిఒ కుమార్, వైస్ ఎంపిపి లు పొలమూరి శ్యాంబాబు, ఇంటిపల్లి ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

ఆలమూరు డిటికి అభినందనలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌గా ఎం.జానకి రాఘవ బాధ్యతలు స్వీకరించడంతో ఆమెకు చెముడులంక వైసిపి నేతలు ఆధ్వర్యంలో బుధవారం అభినందనలు తెలిపి సత్కరించారు. ఆలమూరులో ఆర్ఐగా పనిచేస్తున్న ఆమెను డీటీ గా నియమించడంపై పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, నాయకులు అడబాల వీర్రాజు, దొండపాటి చంటి, నాగిరెడ్డి సత్యనారాయణ, తమ్మన హరి, దొండపాటి వెంకట్రామయ్య, రాయుడు వెంకటేష్, సుంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డిటి జానకిని సత్కరిస్తున్న దృశ్యం



మ్యాథ్స్ క్లబ్‌లో పాల్గొన్న విద్యార్థులు

తాపేశ్వరం శ్రీచైతన్యలో మ్యాథ్స్ క్లబ్

ప్రజాశక్తి - మండపేట

తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో 'మ్యాథ్స్ క్లబ్' ను ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధ వారం ఆవిష్కరి ంచారు. ప్రిన్సిపల్ మాట్లా డుతూ గణితంలో విద్యార్థు లకు మెలకువలను పూర్తి స్థాయిలో బోధించడంలో భాగంగా మ్యాథ్స్ క్లబ్ ను ఏర్పాటు చేసామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులందరు గణితంపై పట్టు సాధించాలని ఉద్దేశ్యంతో ఈ మ్యాథ్స్ క్లబ్ ను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో ఉన్న మూడుదశలు పూర్తి అనంతరం విజేతలకు తరువాత విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారన్నారు. కార్యక్రమంలో రీజనల్ ఇన్చార్జ్ నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము, ప్రైమరీ ఇన్చార్జ్ ఉమ, డీన్ అరణ్, సి- ఇన్చార్జ్ లీలాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి యూనియన్ బ్యాంకు వద్ద బుధవారం మృతుల కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు . మాచర మట్ల గ్రామానికి చెందిన ఖాతాదారుడు గుత్తుల శ్రీనివాస్ నారాయణమూర్తి ఇటీవల మృతి చెందాడు. ఆమె భార్య గుత్తుల లలితకు ఎస్‌యుడి ఇన్సూరెన్స్ ద్వారా రూ.2 లక్షలు అందజేశారు. అలాగే టేకికి చెందిన ఖాతాదారులు చోడే మంగ ఇటీవల మృతి చెందగా ఆమె భర్త లక్ష్మయ్యకు ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కులను బ్యాంక్ మేనేజర్ ఎ.బెనర్జీ, సబ్ మేనేజర్ పి.వాసు అందజేశారు.

ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ఆక్వా రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో అమలాపురంలో ఆక్వా రైతులతో ర్యాలీ ఆందోళన నిర్వహించారు. జిల్లా నాయకులు పంతం నానాజీ, డీఎంఆర్ శేఖర్, అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ముమ్మిడివరం ఇంచార్జ్ పితాని బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లో డిమాండ్‌లపై వినతిపత్రం సమర్పించారు.



సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాఘవరాజు

హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో సైన్స్ ఫెయిర్ ను స్థానికసర్పంచ్ దంతులూరి రాఘవరాజు బుధవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను రూపొందించారు. కార్యక్రమానికి ముమ్మిడివరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు డి.బి.వెంకటరామయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రేవు సొరెడ్డి, హెచ్‌ఎం వీధి సురేష్ బాబు, రాయపురెడ్డి బాబి, గ్రామ పెద్దలుపాల్గొన్నారు.



బంకులో గాలి పంపు పరిశీలిస్తున్న అధికారులు

కేశవరం పెట్రోల్ బంక్‌లో తనిఖీలు

ప్రజాశక్తి -మండపేట

కేశవరంలో శ్రీ వెంకట భాగ్యలక్ష్మి ఏజెన్సీస్ పెట్రోల్ బంక్ లో సివిల్ సప్లై అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. కొండ గుంటూరు గ్రామానికి చెందిన వాహనదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎఎస్ఒ ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎయిర్ పంపు పని చేయడం లేదని టాయిలెట్స్ కు వెళ్లనివ్వలేదని సంబంధిత విషయాలపై ఇక్కడ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట మండలాల్లో 19 పెట్రోల్ బంకులు ఉన్నాయన్నారు. బంకు యాజమాన్లు నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో అన్ని బంకులను పర్యవేక్షణ చేపడతామన్నారు. ఈయన వెంట ఎంఎస్ఒ సుబ్బరాజు ఉన్నారు.



మద్యంబాటిళ్లు ధ్వంసం చేస్తున్నపోలీసు సిబ్బంది

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

జిల్లా ఎస్‌పి సూచనల మేరకు బుధవారం ఎస్ఇబి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్‌తో పాటు అమలాపురం రూరల్ సిఐ సమక్షంలో రూ.76,400 విలువ చేసే 758 ఐఎంఎల్ బాటిళ్లు, 3 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ పరదేశి సిబ్బంది తో కలిసి 30 ఎక్సైజ్ కేసులకు సంబంధించిన బాటిళ్లను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. సిఐ,ఎస్ఐ, పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్‌పి అభినందించారు.